


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం బాపట్ల

సోమవారం | 23 జూన్ 2025 | పేజీలు 8


# క్రీడారంగానికి కూటమి జవసత్వాలు

- ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రాన్ని ప్రారంభించిన శాప్ చైర్మన్ రవినాయుడు, ఎమ్మెల్యే ఏలూరి
- కూటమి ఏర్పడిన ఏడాదిలోనే యుద్ధప్రాతిపదికన క్రీడాభివృద్ధికి శ్రీకారం
- సొంత నిధులతో సాంబన్న అత్యాధునిక జిమ్ ఏర్పాటు ఆదర్శం
- ఎన్టీఆర్ స్టేడియం అభివృద్ధికి మరో రూ.25 లక్షలు కేటాయిస్తాం
- కేవీకే అభివృద్ధికి శాప్ చైర్మన్ కృషి ప్రశంసనీయం: ఎమ్మెల్యే ఏలూరి
- ఎప్పుడైనా రాష్ట్రంలో క్రీడలు అభివృద్ధి చెందాయంటే సీఎం చంద్రబాబు నాయుడు కారణం
- 2029 నాటికి రాష్ట్రంలోని 132 క్రీడా వికాస కేంద్రాలు పూర్తి చేస్తాం
- ఎమ్మెల్యే సహకారంతో పర్చూరు క్రీడాకారుల పదేళ్ల కలను సాకారం చేశాం: శాప్ చైర్మన్ రవినాయుడు





పర్చూరు, మేజర్‌న్యూస్: పర్చూరులోని ఎన్టీఆర్ క్రీడ వికాస కేంద్రాన్ని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని రవినాయుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావులు ఆదివారం క్రీడాకారుల హర్షధ్వానాల మధ్య ప్రారంభించారు. గతంలో 2014 నుంచి 2019లో టిడిపి ప్రభుత్వ హయాంలో 2.25 కోట్లతో నిర్మించిన స్టేడియాన్ని గత వైసిపి ప్రభుత్వంలో ప్రారంభానికి నోచుకోలేదన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే స్టేడియం కు మరమ్మతులు



నిర్వహించి ప్రారంభించామన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, శాప్ చైర్మన్ రవి నాయుడులకు ఘన స్వాగతం పలికారు. షటిల్ కోర్టును ప్రారంభించి కొద్దిసేపు షటిల్ ఆడి క్రీడాకారులను క్రీడాభిమానులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ జగన్ ఐదేళ్ల పాలనలో యువతను గంజాయి డ్రగ్స్‌లకు బానిసలు చేశారని దుయ్యబట్టారు. జగన్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా

మిగతా 3లో

## నేడు మంత్రి నారా లోకేష్ పర్యటన

పంగులూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్యా, ఐటీ మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ఇంకొల్లు పర్యటన అద్దంకి నియోజకవర్గం మీదుగా సాగనుంది. మంత్రి నారా లోకేష్‌తో పాటు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కూడా పర్యటించనున్నారు. జె.పంగులూరు మండలం ముప్పవరం గ్రామంలోకి ఉదయం 8 గంటలకు చేరుకుని అనంతరం పంగులూరు, ఆరికట్ల వారిపాలెం గ్రామాల మీదుగా ఇంకొల్లు చేరుకోనున్నారు. తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు నాయకులు భారీ సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొనాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ క్యాంపు కార్యాలయ ప్రతినిధి ప్రకటనలో తెలిపారు తదుపరి డివిఆర్ సైనిక్ స్కూల్ ప్రారంభోత్సవంలో పాల్గొనున్నారు.

## గిరిజనుల ఇంటికి తాళం వేసిన

# ప్రైవేట్ ఫైనాన్స్ ఏజెంట్లు



- నెల వాయిదాలు కట్టలేదని బింగినపల్లిలో బరితెగింపు
- అధిక వడ్డీలతో అమాయకులను వేధిస్తున్న ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలు





సింగరాయకొండ, మేజర్‌న్యూస్: వృద్ధ గిరిజన కుటుంబం ఇంటికి ఓ ప్రైవేట్ ఫైనాన్స్ ఏజెంట్లు తాళం వేసి కుటుంబ సభ్యులను బయటకు పంపిన ఘటన మండల పరిధిలోని బింగినపల్లి గిరిజనకాలనీలో జరిగింది. బాధితులు తెలిపిన వివరాల మేరకు బింగినపల్లి గిరిజన కాలనీకి చెందిన పొట్లూరి వెంకటేశ్వర్లు స్థానిక కందుకూర్ రోడ్‌లోని ఓ ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థ వద్ద ఒకటిన్నర సంవత్సరం క్రితం 2,50,000 వేలు రుణం తీసుకున్నారు. రుణం మంజూరు చేసిన ప్రైవేట్ ఫైనాన్స్ అధికారులు పొట్లూరి వెంకటేశ్వర్లుకు 1,75,000 వేలు నగదును అందించి, మరో 75 వేలు కంపెనీ ప్రాసెసింగ్ సర్వీస్ కింద వసూలు చేశారు. బాధితుడు తీసుకున్న రుణానికి నెలనెలా వాయిదాలను చెల్లిస్తూ వస్తున్నారు. గత మూడు నెలల నుంచి ఆర్థిక పరిస్థితి సరిగా లేక బాధితుడు వాయిదాలను చెల్లించడం ఆలస్యమైంది. ప్రైవేట్ ఫైనాన్స్ రికవరీ ఏజెంట్లు పొట్లూరు వెంకటేశ్వర్లు ఇంటికి తాళం వేసి బయటకు పంపించేశారు. ఇంటికి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. వెంకటేశ్వర్లు, భార్య వెంకాయమ్మ ఇంటి బయట వసారాలోనే ఉండిపోయారు. ఆదివారం ఈ విషయాన్ని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు సన్నెబోయిన మాలకొండయ్య దృష్టికి తీసుకుని వెళ్లగా ఆయన స్పందిస్తూ నిరక్షరాస్యులు, అమాయకులైన గిరిజనుల వద్ద అధిక వడ్డీలు వసూలు చేస్తూ, వారిని ఇబ్బందులకు గురి చేయడం సరైన పద్ధతి కాదని, బాకీ చెల్లించని పరిస్థితులలో న్యాయపరంగా వసూలు చేసుకోవాలే కానీ, వారిని ఇంటి నుంచి బయటకు పంపిస్తే ఊరుకునేది లేదన్నారు. గిరిజనులకు అండగా ఉంటా మన్నారు. ఈ విషయంపై అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలియజేశారు.




ఒంగోలు నగరంలోని పివిఆర్ బాయ్స్ హైస్కూలులో అఖిల విశ్వగాయత్రి పరివార్ శాంతికుంజ హరిద్వార్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన 108 కుండమాల జ్ఞాన గాయత్రి మహాయజ్ఞంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్  పాల్గొన్నారు.

## కమ్మవారి సేవా సంఘం సేవలు అభినందనీయం

- భవిష్యత్తులో మరిన్ని సేవలు విస్తృతం చేయాలి: ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్
- వంద మంది పేద విద్యార్థులకు ప్రోత్సాహక స్కాలర్‌షిప్పులు అందజేత

ఒంగోలు, మేజర్‌న్యూస్: కమ్మవారి సేవా సంఘం సేవలు అభినందనీయమని, భవిష్యత్తులో కూడా విస్తృతం చేయాలని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. ఆదివారం నగరంలోని పాత బైపాస్ రోడ్డులోని శ్రీ సాయి ఐటిఐ కల్యాణ మండపంలో ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం వారి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ తరగతుల్లో విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థినీ, విద్యార్థులకు ఉన్నత చదువులకు ప్రోత్సాహం అందించే క్రమంలో సుమారు 100 మంది విద్యార్థులకు



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## కొడాలి ప్రమీలకు నివాళులర్పించిన శివప్రసాద్



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని నడింపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త కొడాలి గోపాలకృష్ణ భార్య కొడాలి ప్రమీల ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆదివారం ఆమె పెద్దకర్మ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్, తాతా ఏడుకొండలు, మల్లాది రామకృష్ణ, దివి రాంబాబు, కేసన రామకృష్ణ, గోగినేని వసుధ, మండవ తాతాజీ లు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## సోషల్ మీడియాలో అసత్య ప్రచారంపై కలెక్టర్ కన్నెర



సూర్యా ప్రతినిధి బాపట్ల: జిల్లాలో ఉద్యోగస్తుల బదిలీలపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారని అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుడు లేకపోతే సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉన్నందున వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్నా వైద్యులను కొన్ని చోట్ల బదిలీ చేయలేదని అన్నారు. కొత్తగా ఏర్పాటు అయిన వెనుకబడిన బాపట్ల జిల్లాను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయాలను తీసుకుంటున్నట్టు వెల్లడించారు. ఇందులో భాగంగానే వైద్య ఆరోగ్య శాఖలో బదిలీలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్టు తెలిపారు. బదిలీల అంశాన్ని సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## వివాహ వేడుకలో తాంద్ర



బాపట్ల, మేజర్‌న్యూస్: పొన్నూరు మువ్వా గార్డెన్స్ లో ఆదివారం జరిగిన చందోలు మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు షేక్ దావూద్ కుమారుడు షేక్ షాహిద్ భాషా వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులు షాహిద్ భాషా పర్వీన్ సుల్తానా లను ఆశీర్వదించారు రాష్ట్ర మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు. వారితో పాటు బాపట్ల అసోసి యేషన్ అధ్యక్షులు పుట్ట ఆదిశేషారెడ్డి, నిజాంపట్నం అసోసియేషన్ అధ్యక్షులు షేక్స్ సుల్తాన్ మహబూబ్, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ గౌస్, చెరుకుపల్లి అసోసియేషన్ అధ్యక్షుడు టి సుబ్బారావు, బాపట్ల జిల్లా అసోసియేషన్ ఎవరు అధ్యక్షులు మొహమ్మద్ ఆయుబ్, బాపట్ల జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు బాల సాంబశివరెడ్డి, ఏపీ ఆర్ ఎమ్ ఎస్ ఎస్ రాష్ట్ర కమిటీ గౌరవ సలహాదారులు సుంకర శేషగిరిరావు, సీనియర్ మాజీ సైనికులు ఎస్ఎం సుభాని, డి వెంకటేశ్వర్లు, రుక్మధరావు తదితరులు పాల్గొన్నారు.

## పూర్తి కావస్తున్న చప్టా నిర్మాణ పనులు



భట్టిప్రోలు, మెజర్‌న్యూస్: గత సంవత్సరం కూలిపోయిన సర్ఫ్ లెస్ చ ప్టా స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ 11 కోట్ల నిధులతో నూ తన చప్టా వంతెనను యుద్ధ ప్రాతిపదికన పూర్తి కావస్తున్నది.రానున్న ఖరీఫ్ సీజన్ కు ముందుగానే సాగునీరు అందించే దిశగా ప్రజా ప్రతినిధులు, అధి కారులు,కాంట్రాక్టర్లు కృషి చేస్తున్నట్లు తెలియ వచ్చింది. దీంతో రేపల్లె, భట్టిప్రోలు నగరం,చెరుకుపల్లి మండలాల పరిధిలోని రైతులకు సాగునీరు వరినారులు పోసుకునే సమయానికి అందుతాయని ఆశ భాగం చేస్తున్నారు. ఏది ఏమైనా ప్రభుత్వం సూచనల మేర అధికారులు వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు చే ప్రారంభోత్సవం చేసేందుకు పనులు వేగవంతం చేస్తు న్నట్లు తెలియ వచ్చింది.దీంతో ఈ ప్రాంత రైతాంగం ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీనారాయణస్వామి దేవస్థానంలో పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీనారాయణ స్వామి దేవస్థానం నందు ఆదివారం విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామి వారి అభిషేక విగ్రహానికి పంచామృత అభిషేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి మూల విరాట్టు ఇతర దేవతామూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి దేవస్థానం కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహబాబు, ధర్మకర్త కొమ్మినేని చినఆదినారాయణ అధ్వర్యంలో ప్రధాన అర్చకులు యం.ప్రసాదుశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం ఆవరణలో గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం తదుపరి దేవస్థానం ఆధ్వర్యంలో స్వామివారికి మహానైవేద్యం సమర్పించి పూజలు చేసి హారతులు ఇచ్చి తీర్థప్ర సాదాలు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆధ్వర్యంలో దాతల సహకారంతో భక్తులకు భోజనవితరణ నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇఒ ప్రత్యేక ఏర్పాట్లు చేసి వసతులు కల్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇఒ శ్రీగిరిరాజు నరసింహబాబు కుటుంబ సభ్యులు, ధర్మకర్త కె.చినఆదినారాయణ, పలువురు నాయకులు, స్థానికులు, భక్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా విజయ్‌కుమార్ జన్మదిన వేడుకలు



టంగుటూరు, మేజర్‌న్యూస్: టంగుటూరు మండల టిడిపి అధ్యక్షులు కామని విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు టిడిపి కార్యకర్తలు మధ్య ఘనంగా జరిగినవి. ఈ సందర్భంగా పలువురు మండల తెలుగుదేశం పార్టీ నాయ కులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయ్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విజయ్ కుమార్ బర్తడే కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు తినిపించారు. పలువురు నాయకులు మాట్లాడు తూ విజయ్ కుమార్ మరెన్నో జన్మదిన వేడు కలు జరుపుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్న ట్లు తెలిపారు. కార్యకర్తలను ఉద్దేశించి విజయ్ కుమార్ మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకా ంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్క నాయకునికి, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ బెల్లం జయంతి బాబు, పట్టణ అధ్యక్షులు కామని వెంకట్రావు, ఉపసర్పంచ్ కామని వెంకట్రావు, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు బ్రహ్మానందం, నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు కసుకుర్తి భాస్కర్, జక్కుల శ్రీను, యజమాని, పలువురు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## తాగునీరు పైపుల కనెక్టివిటీ పనులు పరిశీలించిన కమిషనర్

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: గత ప్రభుత్వంలో పట్టణంలోని రహదారుల విస్తరణలో భాగంగా త్రాగునీరు సరఫరా పైపు లైన్లో నూతనంగా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో సరైన నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఇష్టం వచ్చినట్లు మురుగు కాలవలు త్రాగునీరు సరఫరా పైపులైన్లు అనుసంధానమై పట్టణ ప్రజలు దుర్వాసన వస్తున్న నీళ్లు సరఫరా అయినా పరిస్థితులు గతంలో పత్రికలో ఎన్నో కథనాలు వచ్చాయి. పురపాలక కమిషనర్ జి రఘునాథరెడ్డి త్రాగునీరు సరఫరా పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ భీముని గుంట వాగు త్రవ్వ కాలువ వద్ద ప్రధాన పైపులైను ఇంటర్ కనెక్షన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యానగర్, శ్రీనివాస నగర్, పటేల్ నగర్, కారుమూరి హనుమంతరావు నాయుడు కాలనీ, ప్యాడిసన్ పేట తదితర ప్రాంతాలకు నేటి నుండి స్వచ్ఛమైన త్రాగునీరు సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మూర్తి రక్షణ నగర్ వద్ద గల పురపాలక సంఘ త్రాగునీరు చెరువును పరిశీలించారు. ఇంజనీరింగ్ సిబ్బందితో నీటి నిల్వ, సరఫరా, మంచినీటి చెరువు ప్రస్తుత నీటిమట్టం గురించి తెలుసుకున్నారు. 17.5 అడుగులు నీటి నిల్వ ఉందని మంచినీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు లేవని ఇంజనీరింగ్ సిబ్బంది కమిషనర్ కు తెలిపారు.






## ఉచిత వైద్యశిబిరం

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: ఉచిత వైద్య సేవలు ఉపయోగించుకొని పేద ప్రజలు తమ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని చారిటబుల్ ట్రస్ట్ సభ్యురాలు డాక్టర్ మాధవి అన్నారు. బాపట్ల మండలం వెదుళ్ళపల్లి గ్రామంలో శ్రీ గోపరాజు రామచంద్ర రావు రుక్మిణమ్మ చారిటబుల్ ట్రస్ట్ విలేజ్ వెల్నెస్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య కంటి శిబిరము విలేజ్ వెల్నెస్ సంస్థ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. డాక్టర్ బి శరత్ బోస్, డాక్టర్ చల్లా రామ్మోహన్ రావు, డాక్టర్ సిహెచ్ మీనా, డాక్టర్ వినోద్ కుమార్, డాక్టర్ జి ఆంజనేయ చారులు, డాక్టర్ షేక్ గంగా మేరి శిబిరంలో పాల్గొని 122 మంది పేదలకు ఉచిత జనరల్ చెకప్ చేసి మందులు అందించారు 74 మందికి కంటి పరీక్షలు చేసి మందులు అందించారు అవసరమైన వారికి చీరాల అమ్మ ఆసుపత్రి సౌజన్యంతో కళ్ళజోళ్ళు అందించారు. ముందుగా డాక్టర్ మహాదేవ మూర్తి హేమాని ఉచిత వైద్య శిబిరాన్ని డాక్టర్ మాధవి గోపరాజు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాధవి మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య కంటి శిబిరాన్ని వెదుళ్ళపల్లి పరిసర గ్రామ ప్రజలకు వారంలో రెండు రోజులు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేస్తున్నామని వైద్యశాలను ఉపయోగించుకొని పేద ప్రజలు తమ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని కోరారు. మేనేజింగ్ ట్రస్ట్ గోపరాజు రామకృష్ణ సుబ్బారావు, ముత్తాయిపాలెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురజాల శ్రీనివాసరావు, ట్రస్టీలు పిఎస్ శ్రీనివాస్ మూర్తి గోపరాజు పార్థసారథి, బీహెచ్ కిషోర్ బాబు, బి వెంకటరమణ, ఎస్ దిలీప్, కవి ఎస్ సాయి ప్రసాద్, మానవత సేవా సంస్థ అధ్యక్షులు హరిప్రసాద్, ప్రతినిధులు కేశవులు, తోట రామాంజనేయులు, సూర్య బాబు, రజని, బాజీ, డి వెంకటేష్ ఈ సందర్భంగా ఉచిత వైద్య సేవలు అందించిన వైద్యులను సన్మానించి మొక్కలను అందజేశారు.

## వాహనాలు తనిఖీ చేసిన ఎస్సై సంపత్‌కుమార్



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ వద్ద వాహనాలను ఎస్సై సంపత్ కుమార్ ఆదివారం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై సంపత్ కుమార్ మాట్లాడుతూ వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. మైనర్లకు వాహనాలను తల్లిదండ్రులు ఇవ్వవద్దని, అలాగే సరైన పత్రాలు లేని వాహనాలను, నంబర్ ప్లేట్లు లేకుండా రోడ్డు పై నడిపిస్తే సీజ్ చేస్తామని తెలిపారు. అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, వాహ నాలకు ఉన్న పెండింగ్ చలాన్లు కట్టివేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.








# క్రీడారంగానికి కూటమి జవసత్వాలు

**మొదటి పేజీ తరువాయి** క్రీడా వికాస కేంద్రాలు నిరుపయోగంగా మారాయన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్పోర్ట్స్‌కు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. 2029 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 132 ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి పాఠశాలలో 30 వేలతో క్రీడా సామగ్రి అందజేస్తామన్నారు. ఎమ్మెల్యే ఏలూరి విజ్ఞప్తి మేరకు పర్చూరు స్టేడియం అభివృద్ధికి మరో 25 లక్షలు మంజూరు చేస్తామని వెల్లడించారు. నియోజకవర్గ ప్రజల కోసం లక్షలు వెచ్చించి అత్యాధునిక జిమ్ ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు.

**అభివృద్ధికి నోచుకోలేదు: ఎమ్మెల్యే ఏలూరి**

వైసీపీ మూర్ఖపు ఆలోచనలతో నిర్మాణం పూర్తయిన ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రం ప్రారంభోత్సవానికి నోచుకోలేదని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో క్రీడాకారుల క్రీడాభిమానుల కోరిక మేరకు రూ2.25 కోట్లతో పర్చూరు నియోజకవర్గ కేంద్రంలో ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రాన్ని నిర్మాణం చేశామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం మొదలుపెట్టిందని, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని ఆలోచనతో మిగిలిన పనులు పూర్తి చేయకుండా ప్రారంభించలేదని మండిపడ్డారు. వందకు పైగా క్రీడా వికాస కేంద్రాలు మూలన పడ్డాయని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రవినాయుడు చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంటనే దీనిని పూర్తి చేయాలని కోరామని యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొచ్చారని వివరించారు. భవిష్యత్తులో చిన్నగంజాం, మార్టూరు, ఇంకొల్లు మండలం కేంద్రాలలో స్టేడియం ఏర్పాటు చేయాలని కోరమన్నారు. వైఆర్ఐ స్కూలు యాజమాన్యం ఈ స్టేడియానికి స్థలాన్ని ఇచ్చారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలల్లో స్పోర్ట్స్ సంబంధించి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

ఎన్టీఆర్ క్రీడా ప్రాంగణం తమ దశాబ్దాల కల అని పర్చూరు ప్రాంతంలో ఇండోర్ స్టేడియం లేకపోవడంతో తాము ఇబ్బందులు పడ్డారని తమ సమస్యను పట్టించుకోని ఇండోర్ స్టేడియంలో బాగు చేసి ప్రారంభోత్సవం చేసిన షాప్ చైర్మన్, పర్చూరు ఎమ్మెల్యే లకు క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరిని చైర్మన్ రవి నాయుడు వేంకటేశ్వర స్వామి ప్రతిమ అందజేసి శాలువాతో సత్కరించారు. అలాగే పర్చూరు నియోజకవర్గ ప్రజలు తరఫున ఎమ్మెల్యే ఏలూరి శాప్ చైర్మన్ సత్కరించారు. తొలుత వేదపండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్డీవో గ్లోరియా, తహసీల్దార్ బ్రహ్మయ్య, పార్టీ అధ్యక్షులు శంషుద్దీన్, నిర్వాహకులు తంగెళ్ల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.









## నూర్జహాన్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అన్నా

పొదిలి, మేజర్‌న్యూస్: వైసీపీ పట్టణ కన్వీనర్ షేక్ నూర్జహాన్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతు శస్త్ర చికిత్స చేయించుకొని కనిగిరిలోని వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు ఆదివారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అతి త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి వైకాపా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన వెంట వైకాపా జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి తదితరులు ఉన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్: కలెక్టర్

సూర్యప్రతినిధి బాపట్ల



ప్రతి సోమవారం కలెక్టరేట్ లో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం యధావిధిగా సోమవారం కలెక్టరేట్ లో జరుగుతుందని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. అర్జీదారులు జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, తహసిల్దార్ కార్యాలయాల్లో అర్జీలను ఇవ్వవచ్చునని తెలియజేశారు. మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చుని అలాగే వారి అర్జీల నమోదు, నమోదు చేసిన అర్జీల స్థితికి సంబంధించి సమాచారం తెలుసు కోవడానికి1100 నేరుగా ఫోన్ కాల్ చేయవచ్చునని తెలియజేశారు.

# కమ్మవారి సేవా సంఘం సేవలు అభినందనీయం

**మొదటి పేజీ తరువాయి** ఉపకార వేతనాలుగా రూ.25 లక్షల నగదును చెక్కు రూపంలో అందజేశారు. కామని విజయ్‌కుమార్, కామని బాలమురళీ సోదరులు వారి వ్యాపారానికి సంబంధించిన సిఎస్ఆర్ నిధుల నుండి రూ.10 లక్షలు, భగీరధ కెమికల్స్ అధినేత లింగమనేని వెంకట్రామయ్య రూ.1.25 లక్షలు, మన్నం అంజయ్య రూ.50 వేలు, గొట్టిపాటి ఆంజనేయ స్వామి రూ.50 వేలు, గుమ్మళ్ల సురేష్‌బాబు రూ.25 వేలను ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘానికి విరాళంగా అందజే శారు. శ్రీప్రతిభా విద్యాసంస్థల అధినేత నల్లూరి వెంకటేశ్వర్లు 20 మంది కమ్మ విద్యార్థినీ, విద్యార్థులకు కమ్మ సేవా సంఘం వారు కలిసి ఉమ్మడి భాగస్వామ్యంతో ఉచిత విద్య, వసతి సౌకర్యం కల్పించారు. కమ్మవారి సేవా సంఘం వారి వంతుగా ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ చేతుల మీదుగా రూ.5.50 లక్షలు చెక్కును నల్లూరి వెంకటేశ్వర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కమ్మవారి సేవా సమాఖ్య అధ్యక్షులు మండల మురళీకృష్ణ, గూడూరి సత్యనారాయణ, సినీనటుడు, జిల్లావాసి హైపర్ ఆది, సూరపనేని స్వరూపరాణి, మందలపు జగదీష్, గుమ్మడి రామకృష్ణ, అనుమోలు వెంకయ్య చౌదరి, పిడిసిసి బ్యాంకు ఛైర్మన్, కమ్మవారి సేవా సమితి వ్యవస్థాపకులు డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, గౌరవ అధ్యక్షులు చిడిపోతు వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలా హనుమంతరావు, వన్‌కె డోనర్స్ క్లబ్ ఛైర్మన్ పాడిబండ్ల వెంకటేశ్వర్లు, కన్వీనర్ కాట్రగడ్డ రఘు, నాగబోయిన భాస్కర్‌రావు, అబ్బూరి నవీన్, పావులూరి బాపయ్య చౌదరి, కంచర్ల వెంకట నారాయణ, గార్లపాటి





శ్రీనివాసరావు, అధికార ప్రతినిధులు రావుల పద్మజ, కోటపాటి కాశీరావు, మహిళా విభాగం అధ్యక్షురాలు వడ్డెంపూడి వెంకటసుజాత, యూత్ అధ్యక్షులు బొడ్డపాటి వెంకట్, ఈసి సభ్యులు మోటుపల్లి వెంకటేశ్వర్లు చౌదరి, దుగ్గినేని వెంకట్రావు, అంగలకుర్తి నరసింహారావు, గోగినేని శ్రీను, కరిచేటి చంద్ర శేఖర్, మండవ సుబ్బారావు, యూత్ జనరల్ సెక్రటరీ వేమూరి వెంగయ్య, నంబూరి శ్రీరాములు, విద్యా సంస్థల అధినేతలు ప్రతిభ వెంకటేశ్వర్లు, హర్షిణీ విద్యాసంస్థల అధినేత గోరంట్ల రవికుమార్, క్విస్ సంస్థల అధినేత నిడమనూరి నాగేశ్వరరావు, ప్రముఖ డాక్టర్లు, ప్రముఖులు, గోగినేని కిషోర్, పోతినేని శ్రీనివాసరావు, కనక మేడల శ్రీనివాస చక్రవర్తి, సూరపనేని వెంకట కృష్ణారావు, పోట్ల రాధాకృష్ణమూర్తి, మండవ రమా, తదితరులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చీరాలలో సైక్లింగ్ ఛాంపియన్‌షిప్ ప్రారంభం



## శ్రీలక్ష్మీ అమ్మవారికి విశేషాలంకరణ



దర్శి, మేజర్‌న్యూస్: శ్రీలక్ష్మీ అమ్మవారికి వివిధ రకాల పూలతో విశేషాలంకరణను భక్తులు చేశారు. శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారికి వివిధ రకాల పూలతో శోభాయమానంగా అలంకరించారు. దర్శికి చెందిన అమ్మవారి భక్తుడు కట్టకోట హరీష్ ప్రతి ఆదివారం అమ్మవారిని వివిధ రకాల పూలతో అలంకరణ చేస్తుంటాడు. పండుగ పర్వదినాలలో జరిగే అన్నదాన కార్యక్రమానికి హరీష్ భారీ విరాళాన్ని దేవాలయ అధికారులకు అందజేస్తుంటాడు.

## పోలేరమ్మ ఆలయంలో ఎమ్మెల్యే దామచర్ల కుటుంబం ప్రత్యేక పూజలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కామేపల్లి గ్రామంలో వెలిసి ఉన్న పోలేరమ్మ దేవస్థానం ఆలయంలో ఆదివారం ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్‌తో పాటు కుటుంబ సభ్యులు కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయం చుట్టూ ప్రదర్శన నిర్వహించారు పూజల అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ కుటుంబ సభ్యులకు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ పోలేరమ్మ ఆలయం అభివృద్ధికి తోడ్పడేందుకు సహకరిస్తానని దాతలు సహకారం ఉంటే ఆలయాలు అభివృద్ధికి బాటలో ఉంటాయని మరోసారి గుర్తు చేశారు. ఈ ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారం ఎల్లప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ తెలిపారు. వీరి వెంట మండల టిడిపి కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు, కామేపల్లి మాజీ సర్పంచ్ ఏలూరి రాంబాబు, కామేపల్లి గ్రామ టిడిపి సీనియర్ నాయకుడు పి. పెదబాబు, గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.



- యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి
- ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా సైక్లింగ్ ఛాంపియన్‌షిప్ పాటీలు
- వాడరేవులో జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే కొండయ్య



చీరాల, మేజర్‌న్యూస్: యువత చదువుతోపాటు క్రీడలలోనూ రాణించాలని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. ఆదివారం చీరాల శాసనసభ్యులు మద్దలూరు మాలకొండయ్య, ఆయన తనయుడు గౌరీ అమర్నాథ్‌ల జన్మదినం సందర్భంగా వారి ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా సైక్లింగ్ ఛాంపియన్షిప్ కాంపిటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చీరాల మండలం వాడరేవు నుండి ప్రారంభమైన సైకిల్ ఇన్ ఛాంపియన్షిప్‌ను ఎమ్మెల్యే కొండయ్య ముఖ్య అతిథిగా హాజరై పచ్చ జెండా ఊపి సైకిలింగ్ ఛాంపియన్షిప్‌ను ప్రారంభించారు. ఈ సైకిలింగ్ కాంపిటీషన్ 60 కిమీ, 20కిమీ నిర్వహించగా పంజాబ్, కేరళ, చతీస్గడ్, మహారాష్ట్ర, ఒరిస్సా, తమిళనాడు, తెలంగాణ, పలు రాష్ట్రాల నుండి యువత హాజరైయ్యారు. ఈ సందర్భంగా టిడిపి యువనేత మద్దలూరి మహేంద్రనాథ్ మాట్లాడుతూ 60 కిలోమీటర్లకు సంబంధించిన రోడ్ రేస్ సైకిల్ చాంపియన్షిప్ కాంపిటేషన్ ప్రథమ స్థానం సాధించిన వారికి రూ. 1 లక్ష నుండి 7 స్థానం సాధించిన వారికి రూ.5 వేలతో ముగుస్తుందని అదే విధంగా 20 కిలోమీటర్ల ఇండియన్ మేడ్ సైకిల్ ఛాంపియన్షిప్ కాంపిటీషన్లో ప్రథమ స్థానం సాధించిన వారికి రూ.50 వేలు, ద్వితీయ స్థానం రూ.30వేలు, తృతీయ స్థానం రూ.20వేలు బహుమతులు అందజేయబడతాయని అన్నారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సైకిల్ ఛాంపియన్షిప్ కాంపిటేషన్‌కు అధిక సంఖ్యలో హాజరైన క్రీడాకారులకు వారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పలువురు పాల్గొన్నారు.

## నారకొండ దేవస్థానంలో ప్రత్యేక పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని రెడ్డిగారికొత్తపల్లి సమీపంలో దినదినాభివృద్ధి చెందుతున్న భక్తులు అత్యంత నమ్మకంగా భక్తితో పూజించే నారకొండ ధ్యాన నారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం భక్తులు అధికసంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారికి అర్చకులు రోశిరెడ్డి అధ్వర్యంలో ప్రత్యేక అభిషేకం వివిధ పూజలు నిర్వహించి అనంతరం స్వామివారిని పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి పూజలను నిర్వహించి స్వామివారికి నైవేద్యం సమర్పించి భజన కీర్తనలు చేశారు. ఈ సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవస్థానం నిర్వాహకులు పాశం పెద్దక్క అధ్వర్యంలో దాతల సహకారంతో భక్తులకు భోజనవితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా సమీపంలోని నాగేంద్రస్వామి పుట్టవద్ద భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులకు స్వామివారి అనుగ్రహంతో సమస్యలపై హితోపదేశం చేశారు. ఈ కార్యక్రమాల్లో అర్చకులు రోశిరెడ్డి, పాశం పెద్దక్క, తోట రామయ్య, పులి రామిరెడ్డి, పలువురు భక్తులు పాల్గొన్నారు.



## షష్టిపూర్తి వేడుకల్లో గొట్టిపాటి లక్ష్మి దంపతులు

దర్శి, మేజర్‌న్యూస్: హైదరాబాద్‌లో విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎం.భరత్ తాత అయినటువంటి కావురి సాంబశివరావు, హేమలత షష్టిపూర్తి కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్



గొట్టిపాటి లక్ష్మీ, టిడిపి యువ నాయకులు డాక్టర్ కలియాల లలిత్ సాగర్ దంపతులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ శుభ కార్యక్రమానికి విచ్చేసిన సినీ హీరో, హిందుపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ, వసుంధర దంపతులను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణ గొట్టిపాటి లక్ష్మీ, కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై పలు విషయాలపై చర్చించారు.

## ఎద్దుల జాతర – అచ్చమాంబ ఆశీస్సులు





- రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలను ప్రారంభించిన కోటపాటి, యారవ

పామూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్ రావు, కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ ఆదివారం బొట్లగూడూరు పంచాయతీలోని రఘునాథపురం, కమ్మవారిపాలెం వద్ద వెలసిన శ్రీ అచ్చమాంబ పేరంటాల దేవస్థానంలో రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలను ఆదివారం సాయంత్రం ఘనంగా ప్రారంభించారు. దేవస్థానం ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలు పల్లె సంస్కృతి గొప్పతనాన్ని చాటే విధంగా సాగాయి. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్ రావు మాట్లాడుతూ ఇలాంటి పోటీలు పల్లె ప్రజల ఉత్సాహానికి దిక్సూచి అని వ్యవసాయ పూర్వసిద్ధతల్లో భాగంగా సంప్రదాయాలను నిలబెట్టే ప్రయత్నానికి అచ్చం రూపం అని వ్యాఖ్యానించారు. భవిష్యత్ తరాలకు కూడా గ్రామీణ జీవన విధానాన్ని పరిచయం చేయాలంటే ఈ తరహా కార్యక్రమాలు అవసరమన్నారు. పోటీల్లో అనేక గ్రామాల నుంచి వచ్చిన ఎద్దుల జట్లు ఆకర్షణగా నిలిచాయి. ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి పోటీలను వీక్షించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ అడుసుమల్లి నరసింహులు, ధర్మకర్త అడుసుమల్లి చెంచయ్య, సభ్యులు దుద్దుకూరు యోగానందం, దుద్దుకూరు మల్లికార్జున, ఎస్ఐ టి.కిషోర్ బాబు, కోటపాటి నరసింహారావు, గురజాల శ్రీనివాసులు (ప్రజాపతి) కోటపాటి రాజా, గుర్రాల నాగేశ్వరరావు, దేవనబోయిన సుబ్బయ్య, బాల, మోరుబోయిన నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## చీరాలకు రఘుకుల తిలక రారా సింగర్ కొండలస్వామి



చీరాల, మేజర్‌న్యూస్: రఘుకుల తిలక రారా సాంగ్ ఫేమ్ డివోషనల్ సింగర్ కొండలస్వామి ఆదివారం చీరాల చేరుకున్నారు. ఈ పేరాల వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి 50 వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం మీడియా, సోషల్ మీడియాలో ఫేమస్‌గా నిలిచిన రఘుకుల తిలక రారా సాంగ్ పాడి భక్తులను పురప్రజలను అలరింపజేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు సింగర్ కొండలస్వామికి సత్కారం నిర్వహించారు.

# సిపిఐ బలోపేతంతో వామపక్షాల ఐక్యత





దర్శి, మేజర్‌న్యూస్: సిపిఐ బలోపేతంతోనే వామపక్షాల ఐక్యత పెరుగుతుందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు పేర్కొన్నారు. సిపిఐ ప్రకాశం జిల్లా మహాసభలు జిల్లాలోని దర్శి పట్టణంలో ఆదివారంతో ముగిశాయి. ఈ మహాసభలకు అధ్యక్ష వర్గంగా యాసిన్, లక్ష్మి, రమేష్‌లు వ్యవహరించారు. ఈ మహా సభలకు ముఖ్య అతిథిగా హాజరైన ముప్పాళ్ళ నాగేశ్వరరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానికంగా ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి ప్రజలను సమీకరించి, ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకుపోయి సమస్యలను పరిష్కరించడం ద్వారా పార్టీ వేగంగా బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ఆగస్టు నెలలో ఒంగోలులో జరగనున్న సిపిఐ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త పాటుపడాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ ఒంగోలులో జరగనున్న సిపిఐ రాష్ట్ర మహాసభలు విజయవంతం ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు. జిల్లాలోని ప్రతి ఇంటికి సిపిఐ రాష్ట్ర మహాసభల కరపత్రాలు వెళ్లాలి అన్నారు. సోషల్ మీడియాని వినియోగించుకొని రాష్ట్ర మహాసభల ఆవశ్యకత, రాష్ట్ర మహాసభలలో చర్చించబోయే అంశాలు, ప్రజల కోసం సిపిఐ ఇప్పటివరకు చేసిన పోరాటాల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఆగస్టు 23వ తేదీన జరగబోయే భారీ ర్యాలీకి, బహిరంగ సభకు వేలాదిమంది ప్రజలు హాజరైన ప్రతి కార్యకర్త చదవ చూపాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ సిపిఐ జిల్లా మహాసభలు విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్క దాతకు, పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

కార్యక్రమానికి ముందుగా కార్యదర్శి నివేదికను సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ ప్రవేశపెట్టారు. దీనిపై ప్రోగ్రెసివ్ ఫోరమ్ నాయకులు నూనె జగన్మోహన్రావు, కొండేపి నియోజకవర్గం సిపిఐ నాయకులు ప్రభాకర్, దర్శి నియోజకవర్గం నాయ కులు కె.హనుమంతరావు, మార్కాపురం నియో జకవర్గ నాయకులు అందే నాసరయ్య, సిపిఐ ఒంగోలు నియోజక వర్గం నాయకులు వడ్డే హను మాన్‌రెడ్డి, ఆర్ వెంకట్రావు, కొత్తకోట వెంకటేశ్వర్లు, సంతనూతలపాడు నియోజకవర్గ నాయకులు నల్లూరి మురళి, కనిగిరి నియోజకవర్గం నాయకులు పి.ప్రభాకర్, ఒంగోలు నియోజక వర్గం నాయకులు గద్దల రవి, శ్రీరామ్ శ్రీనివాసులు, మార్కాపురం నియోజకవర్గ నాయకులు కృష్ణ గౌడ్, కనిగిరి నియోజకవర్గం నాయకులు వజ్రాల సుబ్బారావు, ఎర్రగొండపాలెం నియోజకవర్గ నాయకులు డి.శ్రీనివాస్, ఏఐఎస్ఎఫ్ నాయకులు రామాంజ నేయులు, పవన్ కళ్యాణ్, డిహెచ్‌పిఎస్ నాయకులు పందిటి మోహన్, పూర్ణ గంటి తిరుమలయ్య, ఏఐవైఎఫ్ నాయకులు కరుణానిధి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్‌డి.మౌలాలి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రావు, ఏపీ మహిళా సమాఖ్య నాయకులు ఎస్.రావమ్మ, ఎస్‌టియు నాయకులు దాసరి శ్రీనివాసులు, కనిగిరి నియోజకవర్గం నాయకులు సయ్యద్ యాసిన్, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె వీరారెడ్డి మాట్లాడారు. కార్యదర్శి నివేదికపై చర్చల్లో వచ్చిన పలు సందేహాలను సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ విసిదీకరించి సమాధానం చెప్పారు.

## గంగమ్మతల్లికి పొంగళ్ళు నైవేద్యం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం డిజిపేట రహదారి మార్గం కెజిబివి సమీపంలోని శ్రీగంగమ్మతల్లి దేవస్థానం నందు ఆదివారం అమ్మవారికి నెల పొంగళ్ళు కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. గత నెలలో వార్షికోత్సవ వేడుకలు జరిగిన సందర్భంగా ఆదివారం మహిళలు, భక్తులు పొంగళ్ళు పెట్టుకుని అమ్మవారికి సమర్పించి పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా గంగమ్మతల్లి అమ్మవారిని పట్టువస్త్రాలు పూలమాలలు నిమ్మకాయ దండలుతో అలంకరణ చేశారు. దేవస్థానం నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల నుండి భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గిద్దలూరు పురపాలక పరిధిలోని శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం చదవటం మాకిష్టంఅనే కార్యక్రమంలో భాగముగా నేడు చిత్రలేఖనం పోటీలను నిర్వహించడం జరిగినది. ఈ చిత్రలేఖనం పోటీలను విశ్రాంత ఉపాధ్యాయులు గ్రంథాలయ అభివృద్ధి కమిటి అధ్యక్షులు బి.రామిరెడ్డి హాజరై పోటీలు ప్రారంభించి మాట్లాడుతూ చిత్రలేఖనం పోటీలు విద్యార్థులకు తమ సృజనాత్మకతను మరియు నైపుణ్యాలను పెంపొందించడానికి ఒక అద్భుతమైన మార్గం పోటీల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించడమే కాకుండా తమ నైపుణ్యాలను ప్రదర్శించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు ఎన్.ప్రసన్నకుమారి గ్రంథాలయ అభివృద్ధి కమిటి కార్యదర్శి ఎస్‌డి ఫరూఖ్ తదితరులు పాల్గొన్నారు.

# 24న వైఎస్ షర్మిలరెడ్డి ఒంగోలు రాక



### జిల్లా కాంగ్రెస్ శ్రేణులతో విస్తృత స్థాయి సమావేశం

### మీడియాతో డిసిసి అధ్యక్షులు షేక్ సైదా

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈనెల 24వ తారీఖున కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఒంగోలు రానున్నట్లు జిల్లా అధ్యక్షులు షేక్ సైదా తెలియజేశారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో షర్మిల షెడ్యూల్‌ను తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా షర్మిల రెడ్డి జిల్లా పర్యటనలో భాగంగా ఈనెల 24వ తారీఖున మధ్యాహ్నం రెండు గంటలకు నెల్లూరు నుండి ప్రకాశం జిల్లా పర్యటనకు వస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆమె రాకను పురస్కరించుకొని జిల్లాలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు కొన సాగుతున్నాయి. ఒంగోలు గుంటూరు రోడ్‌లోని పీఏజీ కన్వెన్షన్ హాల్‌లో జిల్లా విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కొండేపి, సంతనూతలపాడు, దర్శి నియోజకవర్గం సమన్వయకర్తలు సతీష్, దేవరపల్లి సుబ్బారెడ్డి, కైపు వెంకట కృష్ణారెడ్డిలు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.ఈ సందర్భంగా చర్చి సెంటర్లోని స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేస్తారని ఆయన తెలిపారు. జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ మన్నం ప్రసన్న రాజు మాట్లాడుతూ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ విభాగాలు చెందిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ రసూల్, గోరంట్ల కోటేశ్వరరావు, కేకేసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధీర్ వర్మ, టంగుటూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక శాఖలో సభ్యత్వం కార్డు పొందుకోవాలి



టంగుటూరు, మేజర్‌న్యూస్: భవన నిర్మాణ కార్మికులు కార్మిక శాఖలో సభ్యత్వం పొందుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవన కార్మికుల తెలుగు రాష్ట్రాల వ్యవస్థాపక అధ్యక్షులు ఇత్తడి చిన్నారావు పేర్కొన్నారు. టంగుటూరులో ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవన, ఇతర రంగాల ట్రేడ్ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కార్పెంటర్స్, ఎలక్ట్రీషిఎన్స్, సెంట్రింగ్, రాడ్ బెండింగ్ వర్కర్స్ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ నిర్మాణ రంగంలో అనేక రకాల సంక్షేమ పథకాలు ఇప్పటికీ నోచుకోలేనటువంటి కార్మికులు ఎందరో ఉన్నారని తెలిపారు. అలాంటి వారు కార్మిక శాఖలో సభ్యత్వం కార్డు తప్పనిసరిగా తీసుకొని ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాల న్నారు. ప్రతి కార్మికులు ఐక్యత కలిగి కార్మికుల అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.నరసింహారావు, సిహెచ్.కోటేశ్వరరావు, ఎం.నరసింహారావు, కే.సాంబయ్య, పలువురు భావన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## అమ్మవారికి పల్లకి అందజేసిన ప్రజాపతి



పామూరు, మేజర్‌న్యూస్: పామూరు మండలంలోని బొట్లగూడూరు పంచాయతీ పరిధిలోని రఘునాథపురం-కమ్మవారిపాలెం గ్రామాల వద్ద వెలసి ఉన్న శ్రీ అచ్చమాంబ పేరంటాలు అమ్మవారికి నూతనంగా తయారుచేసిన పల్లకిని శ్రీ కుమ్మర శాలివాహన సంఘం అధ్యక్షుడు గురజాల శ్రీనివాసులు (ప్రజాపతి), వెంకటకృష్ణ బ్రదర్స్ సహకారంతో దేవస్థానానికి అందించారు. ఈ సందర్భంగా గురజాల శ్రీనివాసులు(ప్రజాపతి) కుటుంబ సభ్యులు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా భక్తులు విశేషంగా తరలివచ్చి పల్లకిని దర్శించుకున్నారు.

## సేవలో వాసవి క్వీన్స్ క్లబ్ ముందంజ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: పేదలకు సేవా కార్యక్రమాలు చేయడంలో వాసవి క్వీన్స్ క్లబ్ ముందంజలో ఉంటుందని వాసవి ఇంట ర్నేషనల్ క్లబ్ డైరెక్టర్ ఎం.శారదా అన్నారు. కర్లపాలెం వాసవి ఆర్యవైశ్య కల్యాణ మండ పంలో వాసవి క్లబ్,క్వీన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రముఖ సమాజ సేవకులు రమణారావు సహకారంతో 10 మంది పేదలకు 1000 విలువ చేసే సరుకులు, చర్మకారులకు ఉపకర ణాల కిట్ ,జై జవాన్ జై కిసాన్‌లో బాగంగా రైతు, జవాన్‌లకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా రమణారావు మాట్లా డారు. ఈ కార్యక్రమంలో వాసవి ఇంటర్నేషనల్ నాయకులు శివకుమార్, అరుణ, శ్రీదేవి, స్థానిక వాసవి, క్వీన్స్ క్లబ్ నాయకులు యక్కల నాగశ్వేత, ఆలపాటి అనూష, కూనం లక్ష్మయ్య, పరమేశ్వరి, ఎండూరి వసుంధర, అమరా కృష్ణ,కిరణ్ తదితరులు పాల్గొన్నారు

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం
BAPATLA బాపట్ల

## నేడు కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్



సూర్యా ప్రతినిధి బాపట్ల: ప్రతి సోమవారం కలెక్టరేట్ లో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం యధావిధిగా సోమవారం కలెక్టరేట్ లో జరుగుతుందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. అర్జీదారులు జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, తహసిల్దార్ కార్యాలయాల్లో అర్జీలను ఇవ్వవచ్చునని తెలియజేశారు. మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసు కోవచ్చని అలాగే వారి అర్జీల నమోదు, నమోదు చేసిన అర్జీల యొక్క స్థితికి సంబంధించి సమాచారం తెలుసు కోవడానికి 1100 నేరుగా ఫోన్ కాల్ చేయవచ్చునని తెలియజేశారు.

## వృద్ధులు, దివ్యాంగులకు 5 రోజుల ముందే రేషన్

### - తహసీల్దార్ మేకా శ్రీనివాసరావు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వృద్ధులు, దివ్యాంగులకు ఐదు రోజుల ముందే ఇండ్ల దగ్గరకు తీసుకువెళ్లి రేషన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని మండలంలోని ప్రభుత్వ చౌక ధరల దుకాణ డీలర్లకు తాసిల్దార్ మేకా శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జులైలో ఇవ్వాల్సిన రేషనును జూన్ 26వ తేదీ నుంచి డీలర్ల ద్వారా వృద్ధులు, వికలాంగులకు వారి ఇంటి వద్దనే అందించనున్నట్లు చెప్పారు. రేషన్ సంస్కరణల్లో భాగంగా ప్రతి నెలా 26 నుంచి 30వ తేదీలోపు వృద్ధులు, దివ్యాంగులకు ఇండ్ల వద్ద రేషన్ అందించాలని నిర్ణయించామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గిరిజన ప్రాంతాల్లో ఉండే వారికి సరకులను అందించడంలో డీలర్లు చొరవ చూపించాలన్నారు. సమావేశంలో పలువు డీలర్లు, వీఆర్వోలు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల చదువు తల్లిదండ్రులకు గౌరవం



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: విద్యార్థుల చదువు తల్లిదండ్రులకు గౌరవం తీసుకురావాలని, ఉపాధ్యాయులు గర్వపడేలా రాణించాలని విద్యకు విలువ పెరుగుతోంది. పోటీ ప్రపంచంలో ప్రతినిమిషం ఎంతో కీలకమన్నారు. సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు గొప్ప లక్ష్యాలను నిర్ణయించుకొని వాటిని చేరుకోవాలని మండల విద్యాశాఖాధికారి పి.ఆంజనేయులు హితవు పలికారు. ఆదివారం యర్రగొండపాలెం పట్టణంలోని శివాలయం సమీపంలోని గాయత్రి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రతిభా పురస్కారాల అందజేత కార్యక్రమం ఎంతో ఉత్సాహభరితంగా, స్ఫూర్తిదాయకంగా నిర్వహించారు. 2025 మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో స్కూల్ ఫస్ట్ సాధించిన దాదాపు 24 మంది విద్యార్థులకు మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య ప్రముఖులు గోళ్ళ వీర వెంకట సుబ్బారావు నిర్వాహకులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులు మంచి ప్రణాళికతో చదువుకోవాలన్నారు. విద్యాదాతగా పేరొంది న గోళ్ళ వీర వెంకట సుబ్బారావు తన స్వంత నిధులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు మెమెంటోలు, ప్రశంసాపత్రాలు అందించమన్నారు. అనంతరం గోళ్ళ వీర వెంకట సుబ్బారావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మరో మండల విద్యాశాఖాధి కారి మల్లు నాయక్, ఉపాధ్యాయులు పియల్ నారాయణ రాజు, మధు, సుభా ని, నాగేశ్వరరావు, శేషయ్య, పలువురు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిల్డింగ్‌పై నుంచి పడి ఒకరి మృతి



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: పుల్లలచెరువులో దారుణం చోటుచేసుకుంది. బట్టలు తీసేందుకు ఇంటి పైకి వెళ్లిన వ్యక్తి తిరిగి రాని లోకాలకు వెళ్లిపోయాడు. ఈ ఘటన పుల్లలచెరువు మండల కేంద్రంలోని కమ్మవారి పల్లెలో చోటుచేసుకుంది. పూర్తి వివరాలోకి వెళ్ళితే.. పుల్లలచెరువు గ్రామానికి చెందిన ద్రోణాదుల ఆంజనేయులు తండ్రి రమణయ్య (41)అనే వ్యక్తి మృత్యువాత పడ్డాడు. ఆంజనేయులు ఈ నెల 19వ తేదీన బిల్డింగ్ పై బట్టలు తీసేందుకు వెళ్లి అక్కడి నుంచి జారి కింద పడగ తీవ్ర గాయాలు అయ్యి అదే రోజు రాత్రి చనిపోయాడని అతని భార్య ద్రోణాదుల లక్ష్మీ ఇచ్చిన పిర్యాదు మేరకు ఎస్సై సంపత్ కుమార్ కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ప్రాచీన కవిత్వ విశిష్టతను వెలికితీసే గ్రంథం 'వ్యాస మంజూష'



అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రాచీన కవిత్వ విశిష్టతను వెలికితీసే గ్రంథం "వ్యాస మంజూష" అని నారాయణం బాలసుబ్రహ్మణ్యం అన్నారు. తెలుగు సాహిత్యంలోని ప్రాచీన కవితామృతాన్ని నూతన దృక్పథంతో పరిచయం చేసే సాహితీ పరిశోధకుడు డి.వి.యం. సత్యనారాయణ రచించిన "వ్యాస మంజూష" పుస్తక పరిచయ సభ పుట్టంరాజు కళాక్షేత్రంలో అత్యంత వైభ వంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమా నికి ప్రఖ్యాత సాహితీవేత్త మోటుపల్లి రామదాసు అధ్యక్షత వహించగా, ప్రముఖ సాహితీ విమర్శకుడు నారా యణం బాలసుబ్రహ్మణ్యం" వ్యాసమంజూష"లోని ప్రత్యేకతలను సభకు వివరించారు. ఈ సందర్భంగా గాడేపల్లి దివాకరదత్తు, ఆర్.వి.రాఘవరావు, జాగర్లమూడి ప్రతాప్ వంటి సాహితీప్రియులు తమ లఘుపరిచయాలతో పుస్తకంలోని విశేషాలను వివరించారు. ఈ గ్రంథంలో శ్రీనాథుని ప్రాచీన కవిత్వాన్ని అత్యంత లోతుగా అధ్యయనం చేసిన రచయిత, శ్రీనాథం పోతనల సాహితీ బంధాన్ని విశ్లేషించారు. శ్రీనాథుని రచనలలో ప్రత్యక్షమైన ఆంధ్ర వంటకాల ప్రస్తావన, అల్లసాని పేదన, మొల్ల, గురజాడ, విశ్వనాథ, త్యాగయ్య, అన్నమయ్య వంటి కవులపై రచయిత చూపిన అవగాహన పాఠకులను ఆకట్టుకునేలా ఉంది. కన్నడకస్తూరి, మొల్ల సారస్వత ప్రభా, నౌకా చరిత్ర పద్యాల విశ్లేషణ వంటి వ్యాసాల్లో రచయిత యొక్క పరిశోధనా శక్తి ప్రతిబింబించగా, లోకోక్తులపట్ల చూపిన శ్రద్ధ చదివేవారిలో కొత్త చూపును నింపుతుంది. రామాయణంపై విస్తృతంగా రచనలు చేసిన రచయిత, వాటిని సిద్ధాంత గ్రంథంగా అభివృద్ధి చేస్తే, డాక్టరేట్ డిగ్రీకు అర్హత సులభంగా సిద్ధించగలదని పండితులు అభిప్రా య పడ్డారు. ఈ కార్యక్రమంలో పుట్టంరాజు బుల్లెయ్య-రామలక్ష్మమ్మల ట్రస్టు తరఫున పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి, శైలజ దంపతులు రచయితను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాహితీ కౌముది అధ్యక్షులు వారణాసి రఘురామశర్మ, కార్యదర్శి కె.వి.పోలిరెడ్డి, కోశాధికారి చుండూరి మురళీసుధాకరరావు, నిమ్మరాజు నాగేశ్వరరావు, పాటిబండ్ల శ్రీమన్నా రాయణ, గోగులమూడి శేషగిరి, ఆర్టిస్టు బాలు, పి.సి.హెచ్ కోటయ్య, కె రామమోహనరావు, ఎ.యోగయ్య, మలాది శ్రీనివాసరావు, చప్పిడి వీరయ్య, మక్కెన వెంకటేశ్వర్లు, సుధాకర్. అళహరి హరిప్రసాదు, కందికట్టి సత్యనారాయణ, పెండ్యాల అంకయ్య , కె యస్.ఆర్.కోటేశ్వరరావు, పుట్టం రాజు సాయి కుమార్, బాచినపూర్ణ చంద్రరావు, కూరపాటి రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి వాటర్ డిస్పెన్సర్ అందజేత



మార్కాపురం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని శాఖా గ్రంథాల యానికి లయన్స్ క్లబ్ మార్కాపురం తరపున ప్రెసిడెంట్ టీవీ రామకృష్ణారావు తన వివాహ వార్షికోత్సవం సందర్భంగా మార్కాపురం శాఖ గ్రంథాలయంలోని పాఠకుల సౌకర్యం కోసం వాటర్ డిస్పెన్సర్ (బ్లూస్టార్ కంపెనీ) అందజేయడం జరిగింది ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రెసిడెంట్ రామకృష్ణారావు మాట్లాడుతూ జనవరిలో ప్రారంభమైన మా లయన్స్ క్లబ్ మార్కాపురం పట్టణంలో క్లబ్ సభ్యులందరి సహకారంతో చలివేంద్రంబీ పదవ తరగతి పరీక్ష లకు హాజరైన విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్ బీఎగ్జామ్ రైటింగ్ పాడ్స్ ఉచిత పంపిణీబీ హ్యాండ్ రైటింగ్ అనాలసిస్ ప్రోగ్రామింగ్ ద్వారా చేతివ్రాతలో విద్యార్థిని విద్యార్థులకు శిక్షణబీ ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన కలిగించే బ్రోచర్స్ పంపిణీ శివరాత్రి పండుగ రోజు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో యాత్రికులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమంబీ అనారోగ్యం పాడిన పడి పేదరికంతో ఉన్న కుటుంబాలకి నిత్యవసర సరుకులు బియ్యం పప్పు వగైరామొదలైన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఈ రోజున గ్రంథాలయంలోని పాఠకుల సౌకర్యార్థం మంచినీటిని చల్లనిబీ వేడి రూపంలో అందజేసే విధంగా వాటర్ డిస్పెన్సర్ సౌకర్యాన్ని గ్రంథపాలకులు జీవీ శివారెడ్డికి అందజేయడం జరిగింది అని తెలియజేశారు. భవిష్యత్తులో తమ లయన్స్ క్లబ్ ముందుకు పురోగమించి ఇంకా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలియజేశారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రెసిడెంట్ టీవీ రామకృష్ణారావు కుటుంబ సభ్యులతోపాటు లయన్స్ క్లబ్ ట్రెజరర్ బివి రంగయ్య, బైసాని నాగేశ్వరరావు, పాఠకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే బిఎన్‌కు సన్మానం

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ కార్యాలయంలో ఆదివారం జరిగిన ఒక కార్యక్రమంలో సంతనూతలపాడు మండల నూతన టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు ఎమ్మెల్యే విజయ్ కుమార్‌ను కలసి గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్ కు మండల టిడిపి నూతన వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాపట్ల పార్లమెంటు టిడిపి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రంపతోటి అంకారావు, మాజీ మండల టిడిపి అధ్యక్షులు నల్లూరి నారాయణరావు, ఎన్ఎస్పి డిసి సంఘం అధ్యక్షులు నల్లూరి కృష్ణారావు, మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు కే.గోపి, టిడిపి నాయ కులు పి.బుజ్జి, ఎం.రామకృష్ణారెడ్డి, మారెళ్ళ శ్రీనివాస రావు, మద్దినేని శ్రీనివాసరావు, ఆళ్ల అవినాష్, డి.అనిల్ కు మార్, మొలకలపల్లి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు తెలుసుకున్న అనగాని శివప్రసాద్







నిజాంపట్నం, మేజర్ న్యూస్: మండలంలోని కళ్ళిపాలెం గ్రామాన్ని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు శివప్రసాద్ ఆదివారం పర్యటించారు. అక్కడ ఉన్న గ్రామ ప్రజల సమస్యలకు కావలసిన మౌలిక వసతులను అడిగి తెలుసుకొన్నారు. ఎన్నో ఏళ్ల నుండి మా జీవన ఆధారమైన కల్లు, వాటి నుండి తీసే తాటి బెల్లం అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నామని గ్రామస్తులు శివప్రసాద్ కు తెలియజేశారు. అంతేకాక పనులు లేని సమయంలో పనుల కోసం వేరే ప్రాంతాలకు వలస వెళ్లవలసి వస్తుందన్నారు. మాకు ఉపాధి చూపించి గ్రామంలోని మౌలిక వసతులు కల్పించాలని వారు కోరారు. ఈ సందర్భంగా కల్లు నుండి తాటి బెల్లం ఎలా తయారు చేస్తారో శివప్రసాద్ కి తయారుచేసి చూపించారు. ఈ సందర్భంగా దాసరి వెంకటేశ్వరరావు (డివిఆర్) యూత్ ఆధ్వర్యంలో అనగాని శివప్రసాద్ కి పూలదండలు దృశ్యాలు వాళ్ళతో ఘనంగా సత్కరించారు, ఆయన వెంట ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గీత కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, హైకోర్టు న్యాయవాది సుభాషిణి, కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పంతా నిమురళీధర్ రావు, టిడిపి నాయకులు దాసరి వెంకటేశ్వరరావు, (డివిఆర్), నాయకులు, గ్రామ ప్రజలు ఉన్నారు.

## కాల్వ కట్టల ఆధునీకరణ పనులు

పర్చూరు, మేజర్‌న్యూస్: రైతన్నల ఆప్త మిత్రుడు ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక కృషితో గత ఏడాది గండ్లు పడిన కప్పల (మొండి)వాగు కట్టలు యుద్ధ ప్రాతిపదికన పటిష్ఠం చేస్తున్నారు. గత ఏడాది వర్షాలకు మొండి వాగు కట్టలు తెగిపోవడంతో రైతులు ఇబ్బంది పడకూడదని లక్ష్యంతో ముందస్తుగా ఆధునికరణ పనులకు ఎమ్మెల్యే ఏలూరి శ్రీకారం చుట్టారు. ఆదివారం పనులను ప్రారంభించారు. ద్రోణాదుల నుంచి కారంచేడు మండల పరిధిలోని ఆదిపూడి మీదుగా కారంచేడు శివారు వరకు ప్రవహించే ఈ కాలువ మరమ్మతులు చేపట్టారు. ఈ వాగు పరిధిలో కారంచేడు వద్ద సుమారు 1500 ఎకరాల సాగు భూమి ఉంది. వరదల సమయంలో వాగు ఉధృతి పెరిగి కట్టలు తెగుతుం డటంతో రైతాంగం తీవ్రంగా నష్టపోవాల్సివస్తోంది. గడిచిన వైకాపా పాలనలో కాలువల, వాగుల మరమ్మతులు చేపట్టక పోవటంతో రైతులు రైతులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొ న్నారు. వరదల సమయంలో రైతులు ఇబ్బంది పడకూడదని లక్ష్యంతో ఎమ్మెల్యే ఏలూరి స్పందించి మరమ్మత్తులకు ఆదేశించారు. ఎమ్మెల్యే సాంబశివరావుకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రజాసేవలో ముందుంటాం

## డాక్టర్ చాపల వంశీకృష్ణ, డాక్టర్ శాంతకుమారి

### వాసవి క్లబ్, శ్రీరామ్ హాస్పిటిల్ సంయుక్త ఉచిత వైద్య శిబిరం





ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు పట్టణంలోని చివుకుల వారి వీధిలో వాసవి క్లబ్ ఒంగోలు మహిళా విజన్, శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో డాన్ టు డస్క్ ఉదయాస్తమ సేవల్లో భాగంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ ఎముకలు కీళ్లు శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ చాపల వంశీకృష్ణ మాట్లాడుతూ నిస్వార్థ సేవకు ప్రతీక అయినటువంటి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని తెలియజేశారు. వాసవి క్లబ్ ఒంగోలు మహిళా విజన్ అధ్యక్షులు కారం శెట్టి వెంకట సునీత మాట్లాడుతూ ఈ వైద్య శిబిరానికి సహకారం అందించిన శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ చాపల వంశీకృష్ణ, డాక్టర్ చాపల శాంతకుమారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 170 మంది పాల్గొని వైద్య సలహాలు పొందారు. వీరికి ఉచితంగా బిపీ, షుగర్, హెచ్.బి. పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. అలాగే ప్రతినెల మొదటి గురువారం శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు అన్ని మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలకు ఉచితంగా ఓపి, బిపి షుగర్, ఈసీజీ, థైరాయిడ్ పరీక్షలు, గర్భిణీలకు స్కానింగ్, ఎముకల పట్టుత్వ సాంద్రత పరీక్ష, ఊపిరితిత్తుల సామర్థ్యపు పరీక్ష, యూరిక్ ఆసిడ్, పాదాల నరాల స్పర్శ పరీక్ష ఉచితంగా చేయబడునని తెలియజేశారు. ప్రకాశం జిల్లా ప్రజలు ఈ వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ సానల ధీరజ్ బాబు, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ట్రెజరర్ పువ్వాడ నారాయణ, ఐఈసి గార్లపాటి బ్రహ్మానందం, రీజినల్ చైర్మన్ చలువాది సత్యనారాయణ, అచ్యుతా శ్రీనివాసరావు, వాసవి క్లబ్ ఒంగోలు మహిళా విజన్ సెక్రటరీ ఆత్మకూరి శ్రావ్య, ట్రెజరర్ మాడిశెట్టి భవాని, అరవింద లక్ష్మి, చలువాది కవితా రాణి, చక్క ప్రవీణ, వాసవి క్లబ్ సభ్యులు బద్రీ నారాయణ, దాచేపల్లి రవి, ఏ. సాయి సిద్ధు, దేవతి రవికుమార్, జనరల్ మేనేజర్ బైరెడ్డి ప్రవీణ్ కుమార్, మార్కెటింగ్ మేనేజర్ షేక్ ఖాసిం సైదా, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ గోపి, అనిల్, రజనీకాంత్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నదానానికి వచ్చిన లక్షలు దొంగల చేతికి..

### అచ్చమాంబ బ్రహ్మోత్సవాల్లో నిత్యాన్నదాన నగదు మాయం

### విరాళాల బ్యాగుకే కన్నేసిన దొంగలు

### 2.53 లక్షలు దోచుకెళ్లిన దుండగులు

### దేవస్థానం కమిటీ చైర్మన్ అడుసుమల్లి నరసింహులు ఫిర్యాదు



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బొట్లగూడూరు పంచాయతీ పరిధిలోని రఘునాథపురం - కమ్మవారిపాలెం గ్రామాల వద్ద వెలసిన శ్రీ అచ్చమాంబ పేరంటాల అమ్మవారి బ్రహ్మోత్సవాల చివరి రోజు ఆదివారం కార్యక్రమం విచిత్ర మలుపు తిరిగింది. అమ్మవారికి నిత్య అన్నదానానికి భక్తులు సమర్పించిన రూ.2,53,620ల నగదు దొంగలకి స్వాధీనం కావడం ఆలయ పరిసరాల్లో కలకలం రేపింది. విరాళాలు భద్రపరిచిన బ్యాగును దేవత కమిటీ సభ్యులు అమ్మవారి ఆలయంలో ఉంచగా గుర్తు తెలియని దుండగులు బ్యాగును గుత్తి చెరిపేశారు. విషయం గుర్తించిన దేవస్థాన నిర్వాహకులు వెంటనే ఆలయ పరిసరాల్లో గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై అచ్చమాంబ దేవస్థానం కమిటీ చైర్మన్ అడుసుమల్లి నరసింహులు పామూరు పోలీస్ స్టేషన్లో అధికారికంగా ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సంఘటన స్థల విచారణ ద్వారా దర్యాప్తు ప్రారంభించారు.

# యోగా డే కాదు ఎస్సీ, ఎస్టీ, బీసీల వెల్ఫేర్ డే జరపండి: నీలం



ఒంగోలు, మేజర్‌న్యూస్: యోగా డేలు కాదు ఎస్సీ ఎస్టీ బీసీల వెల్ఫేర్ డే జరపాలని ఏడాది పాలన ముగించుకున్న కూటమి ప్రభుత్వాన్ని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. ఆదివారం తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో నీలం మాట్లాడుతూ సామాజిక న్యాయానికి పాతరేసి వందల కోట్ల ప్రజాధనం యోగాంధ్ర పేరుతో ఖర్చు చేయటం కూటమి ప్రభుత్వ సనాతన ధర్మ పరిరక్షణ ప్రమోషన్‌లో భాగమేనన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయినా ముఖ్యమంత్రి అధ్యక్షతన ఆరు నెలలకు ఒకసారి జరగవలసిన ఎస్సీ ఎస్టీ స్టేట్ లెవెల్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం ఒక్కసారి కూడా జరపలేదన్నారు. పూర్వపు తెలుగుదేశం ప్రభుత్వంలో ఆమోదించిన జస్టిస్ పున్నయ్య కమిషన్ జీవోలను అమలు చేయకుండా ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. ప్రతినెల 30వ తేదీన మండల స్థాయిలో జరగవల సిన సివిల్ రైట్స్ డే రాష్ట్రంలో ఎక్కడ జరగటం లేదన్నారు. ప్రతినెల 1వ తేదీన భూస్వాములు వ్యాపారవేత్తలైన కేంద్ర మంత్రులు ముఖ్యమంత్రులు ఎమ్మెల్యేలు జీతాలు ఇతర అలవెన్సులు తీసుకుంటూ ఎస్సీ ఎస్టీలకు వచ్చిన అట్రాసిటీ రిలీఫ్, ఎస్సీ ఎస్టీ బీసీ కార్పొరేషన్ల నిధులు తల్లికి వందనం లాంటి పథకాలకు మళ్లించడం సనాతన యోగాంధ్రాకు దర్పణమని నీలం నాగేంద్రరావు కూటమి ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ బీసీల ఆర్థిక అణిచివేతపై సంక్షేమ వ్యతిరేకతపై ధ్వజమెత్తారు.

# గంగమ్మకు ప్రత్యేక పూజలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన శ్రీ గుంటి గంగాభవాని అమ్మవారి దేవస్థానంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ అమ్మవారి పూజారి బాలరాజు యాదవ్, పి.విజయలక్ష్మి అమ్మవారిని పసుపు కుంకుమ అభిషేకాలతో పూలదండలతో నిమ్మకాయల దండలతో ప్రత్యేక అలంకరణ చేశారు. ఆలయ పూజారి కామేశ్వర్ శర్మ ప్రకాష్ రావు పంతులు అమ్మవారికి అర్చనలు నిర్వహించారు. వచ్చిన మహిళా భక్తులు అమ్మవారికి పొంగల్ పెట్టి నైవేద్యం సమర్పించి ధ్వజస్తంభం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కలు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ కే.గురుబ్రహ్మం, రికార్డ్ అసిస్టెంట్ ప్రసాదు భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు.

# జిల్లా వైద్యశాఖలో పారదర్శక ఉద్యోగుల బదిలీలపై సంతృప్తి : కిరణ్‌కుమార్‌రెడ్డి



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో జరిగిన ఉద్యోగుల బదిలీల పట్ల ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్‌రెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అతిపెద్ద శాఖగా వివిధ కేటగిరీల ఉద్యోగులను ఎక్కువగా కలిగిన వైద్య ఆరోగ్య శాఖలో జరిగిన బదిలీల పట్ల సంతృప్తిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రకాశం జిల్లా పక్షాన వ్యక్తం చేస్తున్నామని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చిన్నపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డికి వర కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఉద్యోగుల బదిలీల ప్రక్రియపై పై ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులను ఇటు ఉద్యోగులను, ఉద్యోగ సంఘాలను సమన్వయం చేసుకుంటూ బదిలీల గురించి పదే పదే సూచనలు జారీ చేస్తూ బదిలీలు అత్యంత పారదర్శకంగా జరగడానికి కృషి చేసిన వైద్య ఆరోగ్య శాఖ సత్య కుమార్ యాదవ్‌కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఎక్కడ ఏ స్థాయిలోనూ ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా బదిలీలు ఇంత పెద్దఎత్తున జరగడం వైద్య ఆరోగ్యశాఖలో అరుదైన అంశం. సంఘాల ఆఫీస్ బ్యారర్లకు సంబంధించి సాధ్యమైనంత మేరకు ఉద్యోగులకు, ప్రజలకు ఉపయోగపడే విధంగా రిటెన్షన్లు , పోస్టింగ్స్ ఇవ్వడం జరిగిందని మా సంఘం ద్వారా తెలియజేస్తున్నాం. వైద్య ఆరోగ్యశాఖ ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా ప్రభుత్వం కల్పించే సౌకర్యాలు ప్రజలకు అందించే విధంగా ఉద్యోగులు ,ఉద్యోగ సంఘాలు పనిచేస్తాయని మా వంతు కర్తవ్యాన్ని శక్తి వంచన లేకుండా నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పక్షాన కిరణ్ కుమార్‌రెడ్డి తెలియజేశారు.

# అచ్చమాంబ ఆలయంలో కోటపాటి జనార్దన్ పూజలు

పామూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని బొట్లగూడూరు పంచాయతీ పరిధిలోని రఘునాథపురం-కమ్మవారిపాలెం గ్రామాల మధ్య వెలసిన శ్రీ అచ్చమాంబ పేరంటాలు బ్రహ్మోత్సవాల్లో అమ్మవారి ఆలయంలో ఆదివారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో తలనమిలించిన ఆయన అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరికీ వరించాలంటూ ప్రార్థించారు. ఈ సందర్భంగా అచ్చమాంబ దేవస్థాన కమిటీ చైర్మన్ అడుసుమల్లి నరసింహులు, టిడిపి నాయకులు కోటపాటి నరసింహారావు, కోటపాటి రాజా తదితరులు పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తజనాలతో నిండిపోయి ఉత్సవమూధాన్ని తలపించింది. అమ్మవారి పట్ల కోటపాటి జనార్దన్ రావు భక్తి ఆలయ అభివృద్ధిపై ఆయన చొరవను కమిటీ సభ్యులు ప్రశంసించారు. అనంతరం ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా చేపట్టిన కార్యక్రమాలను పరిశీలించారు.



# అచ్చమాంబ అమ్మవారికి పూజలు

పామూరు,మేజర్‌న్యూస్: బొట్లగూడూరు పంచాయతీ పరిధిలోని రఘునాథపురం - కమ్మవారిపాలెం గ్రామాల మధ్య వెలసి ఉన్న శ్రీ అచ్చమాంబ పేరంటాలు అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా అమ్మవారికి శ్రీ వెంగమనాయుడు సమేత శ్రీ అచ్చమాంబ పేరంటాలు అమ్మవారికి శాస్త్రోక్తంగా నిర్వహించగా భక్తుల సంబరాలు నెలకొన్నాయి. ఈ కార్యక్రమంలో టిడిపి పామూరు మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, టిడిపి విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, టిడిపి సీనియర్ నాయకులు పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), కోటపాటి రాజా, మండ్ల రమణయ్య పాల్గొని అమ్మవారి కటాక్షాన్ని పొందారు. వీరికి అమ్మవారి దేవస్థాన కమిటీ చైర్మన్ అడుసుమల్లి నరసింహులు, ధర్మకర్త అడుసుమల్లి చెంచయ్య, కమిటీ సభ్యులు దుద్దుకూరు మల్లికార్జున స్వాగతం పలికి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేస్తూ ఘనంగా సత్కరించారు.

# పల్లపోలు సాంబయ్య 99వ జయంతి వేడుకలు



వేటపాలెం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ సోషలిస్టు పార్టీ ప్రెసిడెంట్ మరియు సర్పంచ్ గా పనిచేసిన కీర్తిశేషులు పల్లపోలు సాంబయ్య 99 వ జయంతి సందర్భంగా వేటపాలెం పంచాయతీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా విచ్చేసిన ముఖ్య అతిథి విశ్రాంత ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాసరెడ్డి సాంబయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విశ్రాంత మేనేజర్ నారాలశెట్టి కృష్ణ మాట్లాడుతూ రైతు సంఘం ప్రధాన కార్యదర్శిగా పాదయాత్రలు పోరాటాలు కొల్లా వెంకయ్యతో కలసి పని చేశారని చెప్పారు. కార్యక్రమంలో అతిథులుగా వచ్చినటువంటి వారిని గౌరవిస్తూ పల్లపుల్ల సాంబయ్య కుమారుడు నాగ మనోహర్ లోహియా వారిని దుశాల్వాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రతినిధి బట్ట వెంకటేశ్వర్లు, పాస్టర్ వెంకటయ్య స్వామి, గుర్రాల శేషు కుమారి, పాస్టర్ పశుపులేటి వసంత కుమారి, గీతా లక్ష్మి, సిపిఎం మహిళా ప్రతినిధి బొమ్మిడి విజయనిర్మల, వాలంటీర్ యనమల ఈశ్వరమ్మ పంచాయతీ మాజీ సభ్యురాలు రుద్రమాంబ పురం కొండూరు గోవిందు, రామిశెట్టి సాయి శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికై 'కాల్ సెంటర్ - 1100'

## ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారం కోసం 'కాల్ సెంటర్ - 1100'ను ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ కాల్ సెంటర్ ద్వారా మీ సమస్యలను ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవచ్చు. అర్జీదారులు 1100 నెంబర్‌కు డయల్ చేసి, తమ సమస్యను విన్నవించిన యెడల ఆన్ లైన్ నందు రిజిస్టర్ చేసి సంబంధిత అధికారికి మీ సమస్యను పంపి తద్వారా పరిష్కరించబడుతోంది. మీ మొబైల్ నెంబర్‌కు మెసేజ్ ద్వారా నిర్ధారణ సందేశం పంపబడుతోంది. మీ అర్జీ స్థితి, సమాచారం కొరకు 1100 కాల్ చేసి తెలుసుకోవచ్చు. జిల్లాలోని ప్రజలు మీ సమస్యల పరిష్కారం' కాల్‌సెంటర్- 1100'ను వినియోగించుకోవల్సిందిగా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా సూచించారు.

# వైఎస్ షర్మిల ఒంగోలు పర్యటనను విజయవంతం చేయండి

### - ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ బి.ఆర్.గౌస్ పిలుపు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈ నెల 24వ తేదీన ఒంగోలు వస్తున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పర్యటనను విజయవంతం చేయాలని ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ బీఆర్.గౌస్ పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో తీవ్రంగా విఫలమైందని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, కాంగ్రెస్‌పార్టీ పునర్నిర్మాణం, భవిష్యత్ కార్యాచరణ పై కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిసీసీ అధ్యక్షులు వైయస్ షర్మిల దిశా నిర్దేశం చేసున్నారని, ఆమెతో పాటుగా ఈ కార్యక్రమంలో జాతీయ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని పార్టీ బలోపేతానికి కార్యకర్తల నుండి సలహాలు, సూచనలు తీసుకొని అధిష్ఠాన వర్గానికి తెలియజేయనున్నారని, కావున ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గంలోని మండల స్థాయి, గ్రామస్థాయి, బూత్ స్థాయిలోని ప్రతి కార్యకర్త, అనుబంధ విభాగాల నాయకులు కార్యక్రమానికి తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



హైదరాబాద్ హైటెక్స్‌లో మాజీ కేంద్రమంత్రి, ఎన్నో పర్యాయాలు ఎంపి, ప్రముఖ వ్యాపారవేత్త కావూరి సాంబశివరావు 60వ వివాహ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి

# అలంకార శోభలో అచ్చమాంబ

### బండ్లు, పొంగలతో అచ్చమాంబ బ్రహ్మోత్సవానికి పూర్ణాహుతి

### రాష్ట్రస్థాయి ఎడ్ల ప్రదర్శన ఆకర్షణ భక్తులతో కోలాహలంగా ముగింపు



పామూరు, మేజర్‌న్యూస్: బొట్లగూడూరు పంచాయతీ పరిధిలోని రఘునాథపురం %-% కమ్మువారిపాలెం గ్రామాల మధ్య భక్తుల ఆరాధ్య దైవమైన శ్రీ అచ్చమాంబ అమ్మవారి పేరంటాల బ్రహ్మోత్సవాల్లో చివరి రోజు కార్యక్రమాలు వైభవోపేతంగా నిర్వహించారు. ఆదివారం జరిగిన ఉత్సవాల్లో భక్తుల రద్దీ నెలకొంది. అమ్మవారికి బండ్లు, పొంగళ్ళతో ప్రత్యేక నైవేద్య పూజలు నిర్వహించగా, అనంతరం అన్నప్రసాద వితరణతో భక్తులకు తృప్తి కలిగించారు. భక్తుల చెంతకే వెళ్లి అన్నప్రసాదాన్ని అందజేయడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి ఎడ్ల ప్రదర్శన నిర్వహించగా, అనేక గ్రామాల నుంచి ప్రత్యేకంగా తెచ్చిన శ్రేణిబద్ధంగా అలంకరించిన ఎడ్లు భక్తులను ఆకట్టుకున్నాయి. అమ్మవారిని ప్రత్యేక అంగాలతో అలంకరించి శోభాయమానంగా దర్శనమిచ్చారు. ఈ బ్రహ్మోత్సవ కార్యక్రమాలను అచ్చమాంబ దేవస్థాన కమిటీ చైర్మన్ అడుసుమల్లి నరసింహులు సమర్థవంగా నిర్వహించగా, ధర్మకర్త అడుసుమల్లి చెంచయ్య, దేవస్థానం కమిటీ సభ్యులు దుద్దుకూరు యోగానందం, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్‌బోర్డు భూముల్లో అక్రమ కట్టడాలు తొలగింపు: కమిషనర్

### అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక




పొదిలి, మేజర్‌న్యూస్: పట్టణంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆదివారం నగర పంచాయతీ కమిషనర్ కేవీఎల్ నారాయణరెడ్డి దగ్గరుండి పరిశీలించారు. అనంతరం ఒంగోలు వెళ్ళు ప్రధాన రహదారి పక్కన ఎంతో విలువైన వక్ఫ్‌బోర్డు స్థలాన్ని ఆక్రమించుకొని అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారనే సమాచారం మేరకు అక్కడికి చేరుకొని పరిశీలించారు. అనంతరం జెసిబి సహకారంతో అక్రమంగా వేసిన రోడ్డును చెరిపి, అక్రమంగా నిర్మించిన కట్టడాలను కూల్చివేశారు. అక్రమా ర్కులకు సంబంధిత వక్ఫ్ సభ్యులే రూ.92000 తీసుకొని రసీదు ఇచ్చారని, ఆ రసీదు పై సర్వే నెంబర్ 820అని రాసి ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. వక్ఫ్ బోర్డు భూములను అడ్డుపెట్టుకొని చేస్తున్న అక్రమాల గురించి వక్ఫ్‌బోర్డు చైర్మన్, జిల్లా కలెక్టర్‌కు నివేదిక రూపంలో అందించి సంబంధిత అక్రమార్కులపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ భూములు, దేవాలయ భూములు, రోడ్లను ఆక్రమించుకొని విక్రయించిన వారి పైన, కొన్నవారి మీద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం స్థానిక పెద్ద బస్టాండ్ సెంటర్లోని బస్సు షెల్టర్లో ప్రయాణికులు కూర్చునేందుకు రూ. 35 వేల రూపాయలతో 10 బల్లలు ఏర్పాటు చేసిన కొండవీటి కాంతా రావును కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు. బస్సుషెల్టర్ పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని పారిశుద్ధ్య మేస్త్రీలను ఆదేశించారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ మారుతీరావు, నగర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# కోలాహలంగా ఎమ్మెల్యే మాలకొండయ్య పుట్టినరోజు వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన బాపట్ల, పర్చూరు ఎమ్మెల్యేలు





చీరాల, మేజర్‌న్యూస్:చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పుట్టిన రోజు వేడుకలు ఆదివారం పార్టీ కార్యాలయం వద్ద కోలాహలంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద కుమారుడు గౌరీ అమర్నాథ్‌తో ఎమ్మెల్యే కేకు కట్ చేశారు. పర్చూరు, బాపట్ల ఎమ్మెల్యేలు ఏలూరు సాంబశివ రావు, వేగిశన నరేంద్రవర్మలు చేరుకొని ఎమ్మెల్యేకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న అధికారులు సిబ్బంది కలిసి పుష్పగుచ్చాలు, పూలు, పండ్లు అందజేశారు. వీరితో పాటు చీరాల నియోజకవర్గంలోని అన్ని గ్రామపంచాయతీలు, మున్సిపల్ వార్డుల టిడిపి,నాయకులు కౌన్సిలర్లు, పార్టీలో వివిధ హోదాలో ఉన్న వ్యక్తి ఎమ్మెల్యేకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి శ్రేణులు మాట్లా డుతూ కృషి పట్టుదల ఉన్న నేత చీరాల ఎమ్మెల్యే మాల కొండయ్య అని గుర్తు చేశారు. అల్లర్లు, గొడవలకు ఆస్కారం లేకుండా చీరాలలో ప్రశాంత వాతావరణం నెలకొల్పిన వ్యక్తి మన ఎమ్మెల్యే అని అన్నారు.

**మహిళలకు స్కూటర్లు పంపిణీ**

చీరాల పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలలో సభ్యులుగా ఉన్న పలువురు మహిళలకు చీరాల బాపట్ల ఎమ్మెల్యేలు మాలకొండయ్య, నరేంద్ర వర్మ



చేతుల మీదగా స్కూటీలు అందజేశారు. సందర్భంగా మహిళ ఆర్థిక అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపేట వేస్తుందని వారు చెప్పారు. ఏడాది పాలనలో అభివృద్ధి సంక్షేమంతో ప్రభుత్వం విజయవంతంగా ముందుకెళ్తున్నారు. కార్యక్రమంలో చీరాల ఏఎంసి చైర్మన్ కౌతవరపు జనార్ధన్, సిద్ది వెంకట బుచ్చే శ్వరరావు డి.ఎస్.పి ఎండి మొహిద్దీన్, సిఐలు శేషగిరిరావు, నాగభూషణం, ఎస్సై చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, మెప్మా సీఎంఎం డిసీహెచ్ కొండయ్య, ఇతర శాఖల అధికారులు, టీడీపీ, జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# డైరీ టెక్నాలజీ కాలేజీ ప్రిన్సిపల్‌పై కఠినచర్యలు తీసుకోవాలి

### ఏపి గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వినుకొండ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : డైరీ టెక్నాలజీ కాలేజీ ప్రిన్సిపల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఏపి గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు డిమాండ్ చేశారు. 75 సంవత్సరాల స్వాతంత్రానంతరం కూడా ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలలో కుల వివక్ష సిగ్గుచేటు అని పత్రికా ప్రకటన ద్వారా ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతి పట్టణంలో డైరీ టెక్నాలజీ కాలేజీ ప్రిన్సిపల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యాలయాలు దేవాలయాలతో సమానమని అక్కడ నుండి దేశానికి భావిభారత పౌరులుగా తీర్చిదిద్ది సమాజానికి ఉపయోగపడే విద్యార్థులు మేధావులుగా తయారవుతా రని, అటువంటి చోట తోటి అధికారులను కుల వివక్షకు గురిచేయడం అవమానించడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. అధికారి రవివర్మను అవమానపరిచిన ప్రిన్సిపల్‌పై సుమోటోగా కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి. ఇటువంటి వివక్షతో కూడిన చర్యలు పునరావృతం కాకుండా, ఇతరులు ఎవరూ పాల్పడకుండా ఉండేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, రవివర్మకి వైస్ ఛాన్సలర్ ఏర్పాటు చేసే టేబుల్ కుర్చీలు కాదని, మిగతా అధికారులతో పాటుగా ఆత్మగౌరవంగా జీవించే విధంగా చర్యలు ఉండాలని, అధికారులను అధికారులుగానే చూడాలి కాని కులంతో కాదని, ఈ సంఘటనకు బాధ్యులైన వారందరిపై చర్యలు తీసుకోవాలని గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు డిమాండ్ చేశారు.